క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: వరంగల్‌లోని పలు ప్రాంతాల్లో ఈ నెల 22న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని టీజీ ఎన్పీడీసీఎల్ వరంగల్ టౌన్ డీఈ శంకేశి మల్లికార్జున్ తెలిపారు. 11 కేవీ గాంధీనగర్, 11 కేవీ ఓసిటీ, 11 కేవీ ఈఎస్ఐ ఫీడర్‌లోని క్రిస్టియన్ కాలనీ, గాంధీనగర్, ఎస్ఆర్ నగర్, ఓసిటీ, 100 ఫీట్ రోడ్డు, నర్సంపేట రోడ్డు, ప్లాటినం జూబ్లీ స్కూల్, అబ్బనికుంట, ఎస్ఆర్‌టీ, టీఆర్‌టీ కాలనీ, జాన్‌పీరీలు ప్రాంతాల్లో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కేడీసీ విద్యార్థికి ఉద్యోగం



విద్యారణ్యపురి: హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో బీసీఏ విద్యార్థి గోనె కార్తీక్.. ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ టీసీఎస్‌లో ఉద్యోగం సాధించారని కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ ఆఫీసర్ డాక్టర్ అనిల్‌కుమార్ తెలిపారు. కళాశాలలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో కార్తీక్‌ను ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గుర్రం శ్రీనివాస్, అధ్యాపకులు డాక్టర్ శ్రీనాథ్, రవికుమార్, శ్రావణకుమారి, రమేష్, సీహెచ్.శ్రీకాంత్, జీకే.కుమార్, శ్రీనివాస్ అభినందించారు.

విద్యార్థినికి అభినందన



ఖిలా వరంగల్: వరంగల్ శివనగర్ చెందిన మల్లోజు సత్యనారాయణ, రోజా దంపతులు కుమార్తె మల్లోజు ప్రద్యుతి.. సింగరేణి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించారు. ఈ మేరకు ఆమెను సామాజిక వేత్త మేరుగు అశోక్, తదితరులు ఆదివారం అభినందించారు. వైద్య చదువుకు తనవంతం సహాయ సహకారాలు అందిస్తాయని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దాసి అరుణ, మెరుగు సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

స్నేహలతకు సన్మానం

హన్మకొండ కల్చరల్: హనుమకొండ గోకుల్‌నగర్‌కు చెందిన నక్క స్నేహలతకు ఇటీవల జాతీయ ఉత్తమ బోధన –2025 అవార్డు లభించింది. ఆమె నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ కొండాపూర్, హైటెక్ సిటీ సంస్థలో సీనియర్ ఇన్‌స్ట్రక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ మేరకు వేయిస్తంభాల దేవాలయంలో ఆదివారం సాయంత్రం జరిగిన బతుకమ్మ ఉత్సవాల ప్రారంభోత్సవం కార్యక్రమంలో స్నేహలతను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, తదితరులు ఘనంగా సన్మానించారు.

యువ వికాస్ భారత్

కాజీపేట రూరల్: కాజీపేట జంక్షన్‌లోని రైల్వే ట్రైనింగ్ సెంటర్‌లో కాజీపేట బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయ నిర్వాహకురాలు శ్రీదేవి ఆధ్వర్యంలో నషా ముక్త్ యువ వికాస్ భారత్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ప్రధాని నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని చేపట్టిన ఈ కార్యక్రమంలో విదేశీ వస్తువులను స్వీకరించం.. స్వదేశీ వస్తువులనే ఉపయోగిస్తాం.. వ్యసనాల జోలికి పోము అనే అంశాలపై 100మందితో ప్రతిజ్ఞ చేయించినట్లు బ్రహ్మకుమారి శ్రీదేవి తెలిపారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి



ఏలియా (ఫైల్)

హసన్‌పర్తి: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఓ ఆటో డ్రైవర్ మృతి చెందాడు. ఈ మేరకు మృతుడి కుటుంబ సభ్యులు హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం వంగపహాడ్‌కు చెందిన ఆటో డ్రైవర్ దోమ ఏలియా (55) వారం రోజుల క్రితం ఆరెపల్లి నుంచి వంగపహాడ్‌కు ఆటోలో ఇంటికి బయల్దేరాడు. జాతీయ రహదారి సమీపంలో రోడ్డు దెబ్బతిని ఉండడంతో ఆటో అదుపుతప్పగా ఏలియాకు బలమైన గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

నడికూడ : రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన సంఘటన బస్టాండ్ శివారులో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం ఆత్మకూరు మండలం నీరుకుళ్ల గ్రామానికి చెందిన మహ్మద్ సమీర్ తన తండ్రితో కలిసి బైక్‌పై కమలాపూర్ నుంచి నీరుకుళ్లకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో నడికూడ బస్టాండ్ శివారులోని కెనాలపై వద్దకు చేరుకోగానే ఒక్కసారిగా సైక్లిస్ట్ ఎదురయ్యాడు. దీంతో ఇరు వాహనాలు ఢీకొట్టాయి. దాంతో సమీర్‌కు గాయాలుకాగా, ఆస్పత్రికి తరలించారు.

బతుకమ్మ పేర్చి... భక్తితో కొలిచి

తెలంగాణ సంస్కృతీ సంప్రదాయానికి ప్రతీకైన ఎంగిలి పూల బతుకమ్మను నగర వ్యాప్తంగా మహిళలు, యువతులు, చిన్నారులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి పూజలు చేశారు. సాయంత్రం కాలనీల్లోని కూడళ్లు, దేవాలయాలు, కమ్యూనిటీ హాళ్ల వద్ద బతుకమ్మలను ఉంచి వాటి చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ అతివలు ఆడిపాడారు. అనంతరం వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.

- సాక్షి నెట్‌వర్క్



బతుకమ్మ పేర్చుతున్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



బతుకమ్మతో 59వ డివిజన్ కార్పొరేటర్ గుజ్జుల వసంత



దాస్యం వినయ్ భాస్కర్ సతీమణి దాస్యం రేవతి



అవగాహన కల్పిస్తున్న బాలిక



బతుకమ్మతో చిన్నారి



కాజీపేట రైల్వే ఆలయంలో బతుకమ్మ సంబురాలు





మడికొండలో బతుకమ్మ ఉత్సవాలు



కాశిబుగ్గ శ్రీజగన్నాథ మహిళా పరపతి సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుక



హసన్‌పర్తి: వెంకటేశ్వర కాలనీలో బతుకమ్మలతో మహిళలు



తాళ్ల పద్మావతి ఫార్మసీ కళాశాలలో..



కోటలో బతుకమ్మలతో మహిళలు, చిన్నారులు



కాజీపేటలో బతుకమ్మలతో ఆలయానికి వెళ్తున్న మహిళలు



బతుకమ్మలతో 14వ డివిజన్ లక్ష్మీగణపతి నగర్ వాసులు





నయీంనగర్ జాగృతి కాలనీలో..



హనుమకొండ గుడిబండల్‌లో..



మడికొండ శ్రీసాయి ఆర్చిడ్ కాలనీలో..



కొత్తవాడలో బతుకమ్మ వేడుకల్లో అమెరికా పర్యాటకులు



హనుమకొండ శ్యామల దుర్గాదాస్ కాలనీలో..



వరంగల్ గణేశ్‌నగర్‌లో..



హనుమకొండ వికాస్‌నగర్‌లో..



అమెరికాలో బతుకమ్మ వేడుకల్లో నగర మహిళలు

బహుజనుల అభ్యున్నతికి బాపూజీ కృషి



హన్మకొండ: కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సుందర్‌రాజు, నాయకులు

హన్మకొండ: బహుజనుల అభ్యున్నతికి స్వాతంత్య్ర సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాడారని ఆర్గనైజేషన్ ఆఫ్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ చైర్మన్, కుడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజు యాదవ్ అన్నారు. హనుమకొండ రాంనగర్‌లోని బీసీ భవన్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని ఆదివారం జరుపుకున్నారు. ముందుగా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఓబీసీ నాయకులు డాక్టర్ టి.విజయలక్ష్మి, వేణుమాధవ్, నాయకులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

కాజీపేట అర్బన్: కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతిని హంటర్‌రోడ్డులోని బీసీ నేత హాస్టల్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి బీసీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



కాజీపేట అర్బన్: కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీసీ నేతలు

ప్రత్యేక తెలంగాణ సాధనలో కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేద్దామని పద్మశాలి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు చందా మల్లయ్య, శ్రమశక్తి అవార్డు గ్రహీత కుసుమ శ్యాంసుందర్ అన్నారు. కార్యక్రమంలో దాసరి ప్రేమ్‌సాగర్, ఈగ వెంకటేశ్వర్లు, రవీందర్, శ్యామ్, జానకీ రాములు, కృష్ణారావు, సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతి బిడ్డలకు అండగా 'మెపా'

హన్మకొండ: జాతిబిడ్డలకు ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) అండగా ఉంటుందని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్‌ను హనుమమకొండ రాంనగర్‌లోని నివాస గృహంలో ఆదివారం కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ కష్టపడితే అవకాశాలు వస్తాయన్నారు. ముదిరాజ్ బిడ్డకు అవకాశం కల్పించిన టీఆర్పీ రాష్ట్ర అధ్యక్షుడు తీన్మార్ మల్లన్నకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మెపా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పులి రాజేష్, రాష్ట్ర



పల్లెబోయిన అశోక్‌ను సన్మానిస్తున్న నాయకులు

సలహాదారుడు పులి ప్రభాకర్ ముదిరాజ్, నాయకులు పొన్నం రాజు, నీరటి రాజు, గోనెల విజేందర్, గోనెల సాగర్, పులి మహేష్, బోడ రంజిత్, కొక్కు రమేష్, పోలు రాజు, పల్లెబోయిన సాయితేజ, బొల్లి భాస్కర్, శీలం గిరిధర్ పాల్గొన్నారు.

యూరియా విడుదల చేయాలి

హసన్‌పర్తి: పెగడపల్లి సొసైటీకి వెంటనే యూరియా విడుదల చేయాలని రైతులు కోరారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే కేఆర్.నాగరాజును ఆదివారం కలిసి వినతిపత్రం అందజేశారు. పెగడపల్లి సొసైటీ పరిధిలో నాలుగు గ్రామాల్లో 8,219 ఎకరాల్లో సాగవుతోందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు కేవలం 7,139 బస్తాల యూరియా మాత్రమే పంపిణీ చేశారని తెలిపారు. ఇంకా కొంతమంది రైతులకు ఇప్పటి వరకూ యూరియా అందలేదని వినతి పత్రంలో వెల్లడించారు. వ్యవసాయాధికారులకు ఫోన్ చేసినా స్పందించడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు సొసైటీకి వెంటనే



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

యూరియా విడుదల చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. పీఏసీఎస్ చైర్మన్ చల్లా గోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ ప్రభాకర్, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ రవి, సీతానాగారం మాజీ ఉపసర్పంచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి శరన్నవరాత్రోత్సవాలు



ఆహ్వాన ప్రతులను ఆవిష్కరిస్తున్న సభ్యులు

ఖిలా వరంగల్: లోక కల్యాణార్థం సోమవారం నుంచి అక్టోబర్ 1వ తేదీ వరకు నవదుర్గ చండీహోమం, లలితాదేవి శరన్నవరాత్రి (దసరా) మహోత్సవాలను కనుల పండువగా నిర్వహించనున్నట్లు సీతారామచంద్ర స్వామి ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వొడ్నాల మల్లయ్య, మంచాల కృష్ణమూర్తి తెలిపారు. శివనగర్ సీతారామచంద్రస్వామి దేవాలయంలో చింతం యాదగిరి అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశంలో మహోత్సవాల ఆహ్వాన ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి దేవీ నవరాత్రోత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు. సమావేశంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీరాంరాజేష్, కొండి రాజమౌళి, సభ్యులు ఆడెపు సాంబమూర్తి, సాదుల దామోదర్, మీస సత్యనారాయణ, బత్తుల నవీన్, రావికంటి అశోక్, కుడికాల సుధాకర్, ఉప్పుల శ్రీనివాస్, శామంతుల భిక్షపతి పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ



కాజీపేటలో దేవీ నవరాత్రుల ఆహ్వాన పత్రికలను ఆవిష్కరిస్తున్న భక్తులు

కాజీపేట: కాజీపేట భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయ ఆవరణలో దేవీ నవరాత్రోత్సవాల ఆహ్వాన పత్రికలను భక్తులు ఆదివారం ఆవిష్కరించారు. ఆలయ ప్రధాన అర్చకుడు అయినవోలు ప్రవీణ్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో శివ – శక్తి యూత్ అసోసియేషన్ సభ్యులు పత్రికలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మిట్టపల్లి రవీందర్, బి.రంజిత్ కుమార్, అశోక్‌రాజ్, హరి, భరత్, ప్రశాంత్, రఘు, గణేష్, విజయ్, ఆనంద్, రవితేజ, పండు, తదితరులు పాల్గొన్నారు.

దసరా వేడుకలకు ముస్తాబు



కాజీపేటలో ముస్తాబైన మండపం



ప్రతిష్ఠాపనకు సిద్ధంగా ఉన్న విగ్రహం

కాజీపేట: కాజీపేట పట్టణం దసరా ఉత్సవాలకు ముస్తాబవుతోంది సోమవారం నుంచి తొమ్మిది రోజులపాటు జరగనున్న శరన్నవరాత్రి ఉత్సవాలకు పట్టణంలోని పలు దేవాలయాలు శోభాయమానంగా రూపుదిద్దుకున్నాయి. రోజుకో అవతారంలో భక్తులకు దర్శనమిచ్చే దుర్గమ్మ చివరి మూడు రోజులు ప్రత్యేకంగా కనువిందు చేయనున్నారు. ఇప్పటికే పలు ఆలయాల్లో శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. భ్రమరాంబిక మల్లికార్జునస్వామి, శ్వేతార్క మూలగణపతి, పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయాల్లో భారీ సెట్స్‌తో మండపాలు నిర్మించారు. రంగురంగుల విద్యుత్ దీపాలంకరణ చేశారు. వాటితో పాటు వాడవాడల్లో రావణవధ ప్రతిమలను తయారు చేయడంలో కమిటీ నిర్వాహకులు సభ్యులు నిమగ్నమయ్యారు.

దృష్టి సారించిన పోలీసులు

దేవీ నవరాత్రోత్సవాలు పట్టణంలో భారీగా జరగనున్న నేపథ్యంలో పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఎక్కడెక్కడ దేవీ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారో గుర్తించి సమాచారం సేకరించడంలో పోలీసులు నిమగ్నమయ్యారు. మైక్ నుంచి ఊరేగింపు వరకు ముందస్తు అనుమతులు తీసుకోవాలని సూచిస్తున్నారు. విగ్రహాలు ఇప్పటికే ధూళిపేట నుంచి కాజీపేట పట్టణానికి చేరుకున్నాయి.

ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేముందు జాగ్రత్త

కాజీపేట: బతుకమ్మ, దసరా సెలవుల సందర్భంగా ఇళ్లకు తాళాలు వేసి స్వగ్రామాలు, ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ వై.సుధాకర్ రెడ్డి సూచించారు. కాజీపేట పోలీస్ స్టేషన్‌లో ఆయన ఆదివారం మాట్లాడుతూ వరుస సెలవుల నేపథ్యంలో పోలీస్‌స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ ముమ్మరం చేస్తామని చెప్పారు. కాలనీల్లో ఎవరైనా అనుమానిత వ్యక్తులు తారసపడితే పోలీసులకు వెంటనే సమాచారం అందించాలన్నారు. ఊర్లెళ్లే ముందు నమ్మకంగా ఉండే ఇరుగుపొరుగు లేదా బంధువులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. వీలైనంత మేర త్వరితగతిన ప్రయాణం ముగించుకుని స్వగృహాలకు తరలి రావాలని తెలిపారు. నగదు, విలువైన వస్తువులను ఎట్టి పరిస్థితుల్లో ఇళ్లలో వదిలి బయటకు వెళ్లొదని, విలువైన వస్తువులను బ్యాంకుల్లో భద్రపరుచుకోవాలని సూచించారు. అనుమానితులు కనిపించినా, ఏమైనా ఘటనలు చోటుచేసుకున్నా డయల్ 100తో పాటు 87126 85122 నంబర్లకు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

మడికొండ: పండుగల పూట ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మడికొండ పోలీసులు సూచించారు. ఎవరైనా ఊర్లకు వెళ్తే విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలని లేదా బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలని చెప్పారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే డయల్ 100కు కాల్ చేసి సమాచారం అందించాలని గ్రామ పోలీసు అధికారి మడికొండ హెడ్ కానిస్టేబుల్ జయరాజ్ కోరారు.

సేవాభావం కలిగి ఉండాలి

దామెర : విద్యార్థులు సేవాభావం కలిగిఉండాలని జాతీయ సేవా పథకం రాష్ట్ర పరిశీలకుడు నర్సింహులుగౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని ఒకేషనల్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని ఆదివారం రెండోరోజు కేయూ కోఆర్డినేటర్, ప్రొఫెసర్ ఈసం నారాయణతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తరగతి గదులకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కోఆర్డినేటర్ నారాయణ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకే ఎన్ఎస్ఎస్ దోహద పడుతుందని చెప్పారు. సమావేశంలో మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం కోఆర్డినేటర్ మద్దిలేటి పసుపుల, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ దివాకర్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శ్రీరాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.